విశాలాంధ్ర గుంటూరు జిల్లా

పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పరిశీలన

విశాలాంధ్ర-మంగళగిరి : గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సలీం భాష సోమవారం మంగళగిరి పరిధిలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. వీవర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆత్మకూరు, జడ్పీహెచ్ఎస్ ఆత్మకూరు, వీవర్స్ కాలనీ హైస్కూల్‌లలో విద్యా కార్యకలాపాలను సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి, బోధన విధానాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభ, పాఠ్యప్రణాళిక అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న కేంద్రాలైన నిర్మల హైస్కూల్ ఆత్మకూరు, మంగళగిరి వీవర్స్ కాలనీ హైస్కూల్‌లను సందర్శించి, పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పరీక్షలు సజావుగా, నిబంధనల ప్రకారం జరుగుతున్నాయని అధికారులకు సూచనలు ఇచ్చారు. మండల విద్యాశాఖ అధికారి ఎన్.బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల విద్యార్థులకు తృతీయ బహుమతి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ 2.0 ఆధ్వర్యంలో 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - మెషిన్ లెర్నింగ్ ఇన్ ఫార్మాస్యూటికల్ సైన్స్' అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో నిర్మల ఫార్మసీ కాలేజ్, బి.ఫార్మసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు టి.లక్ష్మీనారాయణ, టి.జశ్వంత్ పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలో తృతీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ సిస్టర్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాముల రెడ్డి విద్యార్థులను అభినందించారు. మార్గదర్శకత్వం వహించిన అధ్యాపకులను కూడా ప్రశంసించారు.

'అంగన్‌వాడీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది'

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టు బడి ఉందని అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార సంస్థ గుంటూరు పార్ల మెంట్ ప్రధాన కార్యదర్శి లాం నవమి అన్నారు. స్థానిక నగరం పాలెంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో అంగన్‌వాడీల వేతనాలు రెండుసార్లు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేన న్నారు. ప్రతి నెల 1వ తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకుని వేతనాల చెల్లింపులో గతంలో ఉన్న ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టి, వేతనాల పెంపు అంశాన్ని వీలైనంత త్వరగా అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5 వేల మినీ అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయబోతుం దని, దీనివల్ల మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు టీచర్లుగా పదోన్నతి పొంది పూర్తిస్థాయి వేతనాలు పొందుతారని అన్నారు. 2025 బడ్జెట్‌లో రూ.20 కోట్లు కేటాయించి దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న గ్రాడ్యూటీ కలను ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందవద్దని సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు.

డాక్టర్స్ ప్లాజాలో 'ఉచిత వినికిడి పరీక్షలు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా స్నేహిల్ స్పీచ్ అండ్ హియరింగ్ రీహాబిలిటేషన్ సెంటర్ నందు ఈ నెల 3వ తేదీ నుండి 15వ తేదీ వరకు 'ఉచిత వినికిడి పరీక్షలు' నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సీనియర్ ఆడియాలజిస్ట్ మరియు స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజిస్ట్ అసోసియేషన్ (ఏపీ ఏఎస్ఎల్ఎ) అధ్యక్షురాలు డాక్టర్ ఆర్.శిరీష సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వినికిడి యంత్రాలపై ఈ నెల 31వ తేదీ వరకు 10 శాతం నుండి 15 శాతం వరకు రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినికిడి సమస్య ఉన్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె వెల్లడించారు.

నేడు చంద్రగ్రహణం... శివాలయం మూత

విశాలాంధ్ర-పెదకాకాని : చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి ఆలయం మూసివేయనున్నట్లు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్, పాలకమండలి చైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు తెలిపారు. ఉదయం 5.30 గంటల నుంచి 9 గంటల లోపు మాత్రమే భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనం, అభిషేకములు, వాహన, రాహుకేతు పూజలు, ఇతర అన్ని ఆర్జిత సేవలకు అనుమతి ఉంటుందని, చంద్రగ్రహణం కారణంగా అన్నప్రసాదం నిలుపుధల చేసినట్లు తెలిపారు. తిరిగి బుధవారం ఉదయం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించిన తదుపరి భక్తులకు ఉదయం 7 గంటల నుంచి శ్రీ స్వామివారి దర్శనం, ఇతర అన్ని ఆర్జిత సేవలకు అనుమతి ఉంటుందని కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు.

ఇళ్ల స్థలాల లబ్ధిదారులను తక్షణమే ప్రకటించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : కార్పొరేషన్ పరిధిలో ఇల్లు లేని పేదలు ఇళ్ల స్థలాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకొని నాలుగు నెలలు కావస్తున్న ఇంతవరకు దరఖాస్తుదారుల దరఖాస్తులు పరిశీలించలేదని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ అన్నారు. ఈ మేరకు ఎంటిఎంసీ పరిధిలోని చిర్రావూరులో సోమవారం స్థానిక సమస్యలపై, సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ అధ్యక్షతన జరిగింది. అనంతరం జరిగిన పత్రిక విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం తాడేపల్లి రూరల్ కార్యదర్శి పల్లె కృష్ణ రూరల్ మండల నాయకులు బొప్పన గోపాలరావు, నాగపోగు విజయరాజు పాల్గొన్నారు.

నల్లకన్ను ఆశయాలు ఆదర్శనీయం: మాల్యాద్రి

విశాలాంధ్ర-తెనాలి : నల్లకన్ను ఆశయాలను ఆదర్శంగా తీసుకొని పార్టీ కార్యాకలాపాలను మరింత బలోపేతం చేయాలని గుంటూరు జిల్లా సీపీఐ కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. ఆ పార్టీ తమిళనాడు నాయకులు, స్వాతంత్ర్య సమర యోధుడు, పోరాట ఉద్యమ నాయకులు నల్లకన్ను సంస్మరణ సభ తెనాలి పార్టీ కార్యాలయంలో జరిగింది. సభకు తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు అధ్యక్షత వహించారు. కోట మాల్యాద్రి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థి దశనుండి కమ్యూనిస్టుగా జీవితాంతం ఉద్యమాలు పోరాటాలు చేసి పేద ప్రజలకు అండదండగా నిలిచి అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించారని చెప్పారు. తమిళనాడు రాష్ట్ర సీపీఐ కార్యదర్శిగా కేంద్ర కార్యవర్గ సభ్యునిగా రాజ్యసభ సభ్యునిగా విశేష సేవలిందించారన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల నాయకులు ఆయనకు సంతాపం ప్రకటించడం ఆయనకు వున్న గౌర వానికి నిదర్శనమన్నారు. తమిళనాడులో కమ్యూని స్టులు, నాయకులు, శాసనసభ్యులు ఎదగటానికి ఆయన చేసిన త్యాగాలు, క్రమశిక్షణ, పార్టీ పట్ల నిబద్ధత కారణమన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ, గుంటూరు జిల్లా నాయకులు వెంకటేశ్వరరెడ్డి, తుంగ బాలస్వామి, పరుచూరి వెంకటేశ్వరరావు, బొల్లిముంత గోపి, మున్సిపల్ కార్మికులు, సిపిఐ నాయకులు నల్లకన్నుకు జోహార్లర్పించారు.

పోలీస్ పీజీఆర్ఎస్‌కు 165 ఫిర్యాదులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు 165 ఫిర్యాదులు అందినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజల సమస్యలను ఎస్పీ, పోలీస్ అధికారులు శ్రద్ధగా విని, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, గడువులోగా చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఒకసారి వచ్చిన ఫిర్యాదును పూర్తిగా విచారించి, సమస్యకు అర్థం చేసుకొని శాశ్వత పరిష్కారం చూపి, ఫిర్యాదుదారు తిరిగి పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా చూడాలని సూచించారు. బాధితులతో సానుభూతితో బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం, భరోసా పెంపొందించాల్సిందిగా స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదుదారునికి తన ఫిర్యాదు పురోగతి గురించి నిరంతరం సమాచారం అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కుటుంబ వివాదాలు, ఆస్తి సంబంధిత తగాదాలు, భూ వివాదాలు, రుణ-ఆర్థిక సమస్యలు, మోసపూరిత కేసులు, సామాజిక అసౌకర్యాలు, వ్యక్తిగత వివాదాలు వంటి పలు అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు పీజీఆర్ఎస్‌లో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్, ట్రాఫిక్ డీఎస్పీ, ఇన్‌చార్జ్ పశ్చిమ డీఎస్పీ బెల్లం శ్రీనివాస్, సీసీఎస్ డీఎస్పీ, ఇన్‌చార్జ్ దక్షిణ డీఎస్పీ మధుసూదన్ రావు, పీజీఆర్ఎస్ సీఐ బిలాలుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవితవ్యానికి దిక్సూచి 'భవిష్య'

విశాలాంధ్ర-మంగళగిరి : విద్యార్థుల భవితవ్యానికి స్పష్టమైన దిశానిర్దేశం చేయాలనే ఉద్దేశంతో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో సోమవారం నిడమర్రులోని మోడల్ స్కూల్‌లో విజ్ఞానదాయక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు కెరీర్ మార్గదర్శకత్వం అందించాలనే ఉద్దేశంతో 'భవిష్య' పేరిట ముద్రించిన పుస్తకాలను పంపిణీ చేశారు. రాజధాని అమరావతి పరిసర ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న నిడమర్రు మోడల్ స్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు ప్రెగడ రాజశేఖర్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. దివ్యాంగులకు కృత్రిమ చేతులు, కాళ్ల పంపిణీతో పాటు 9 నుంచి 14 సంవత్సరాల బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నివారణ టీకా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని పదో తరగతి నుంచి పీజీ వరకు వివిధ కోర్సులు, ప్రొఫెషనల్ కోర్సులు, ఉపాధి అవకాశాలు, స్కాలర్‌షిప్‌లపై సమగ్ర సమాచారం కలిగిన 'భవిష్య' పుస్తకాలను ముద్రించామని చెప్పారు. మంగళగిరి నగరంతో పాటు పరిసర ప్రాంతాల ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు వెయ్యి పుస్తకాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ప్రధానోపాధ్యాయురాలు యలమంచిలి దుర్గాభవాని మాట్లాడుతూ విద్యార్థుల కెరీర్‌కు ఉపయోగపడే విధంగా సమగ్ర సమాచారంతో కూడిన పుస్తకాలను అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఆసక్తి రంగాన్ని ఎంచుకుని లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి పారేపల్లి నిరంజన్ గుప్తా, కోశాధికారి కేపీఎస్ ప్రకాశరావు, రొటేరియన్లు కాపరౌతు సుందరయ్య, వడ్లమూడి శ్రీనివాసరావు, రావెల శ్రీనివాసరావు, గోలి శ్రీనివాసరావు, కె.శివరామరాజు, ప్రధానోపాధ్యాయురాలు యలమంచిలి దుర్గాభవాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్న పిల్లల వైద్య సదుపాయం హర్షణీయం

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మండల కేంద్రమైన ఫిరం గిపురంలో చిన్న పిల్లల వైద్య సేవలు సదుపాయం ప్రారం భించడం శుభ పరిణామమని మండలంలోని ఆయా పార్టీలకు చెందిన ప్రజాపతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు గుంటూరు వైద్యులను ప్రశంసించి హర్షం వ్యక్తంచేశారు. గుంటూరుకి చెందిన ప్రొఫెసర్ డాక్టర్.డి.రామకోటయ్య సూచనల మేరకు డాక్టర్. రమాకాంత్ మండల కేంద్రమైన ఫిరంగిపురం మెయిన్ రోడ్‌లో చిన్నపిల్లల వైద్యశాలను హెచ్ఓడి ప్రొఫెసర్, జిజిహెచ్, కాటూరి హాస్పటల్స్ నందు పని చేసిన విశ్రాంత వైద్య నిపుణులు డాక్టర్ నారాయణరావు నూతనంగా ఏర్పాటు చేసిన చిన్న పిల్లల ఆస్పటల్ సోమవారం ప్రారంభించారు. చిన్నపిల్లల ఆరోగ్య సమస్యలతో పాటు పెద్దల ఆరోగ్య సమస్యలను అన్ని వ్యాధులను పరిష్కరించేందుకు మండల ప్రజల కోరిక మేరకు హాస్పటల్‌ను ప్రారంభించారన్నారు. వైద్య సదుపాయాలను సద్వినియోగం ఆరోగ్యంగా జీవించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు మండవ నరసింహారావు, పెరికల హృదయరాజు, పిఎల్. మరియన్న, మార్పుల శివరామిరెడ్డి, కొమ్మారెడ్డి చిన్నప్ప రెడ్డి, బద్దూరి శ్రీనివాస్ రెడ్డి, పెరికల చిన్న, చేవూరి రామ్మోహన్ రెడ్డి, శివ కుమార్ రెడ్డి, డాక్టర్ విశ్రాంతి వెల్ఫేర్ ఆఫీసర్ నాగరాజు, డాక్టర్. పి.తులసి కిరణ్, డాక్టర్ చిన్నమ్మ, డాక్టర్ మానస, డాక్టర్ రమేష్ తదితరులు వైద్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సామూహిక సౌందర్యలహరి పారాయణం

విశాలాంధ్ర-మంగళగిరి : పెదవడ్లపూడి శ్రీ గంగా భ్రమరాంబా సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి పండుగ అనంతరం సోమవారం స్వామివారి 16 రోజుల పండుగ పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివార్లకు గణపతి పూజ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు, రాత్రి ద్వాదశ ప్రదక్షిణలు, పుష్పయాగోత్సవం పూజలు నిర్వహించారు. స్థానిక భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం ప్రతినిధి పాతూరి సుధారాణి ఆధ్వర్యంలో ఆలయంలో సామూహిక సౌందర్యలహరి, శివానందలహరి, లలితా సహస్రనామాయణం, నిర్వహించారు పూజారి నాగలింగం వెంకటసుబ్రహ్మణ్యం పూజలు నిర్వహించారు.

గ్రహణం సందర్భంగా ద్వారబంధనం

విశాలాంధ్ర-మంగళగిరి : సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మంగళగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం ఎగువ, దిగువ సన్నిధులు, ఉపాలయాలను ఉదయం 9 గంటలకు ద్వారబంధనం చేయనున్నట్లు దేవస్థాన అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రహణ శుద్ధి అనంతరం బుధవారం ఉదయం 7 గంటల నుంచి స్వామివారి దర్శనార్థం భక్తులకు ఎగువ, దిగువ సన్నిధులు, ఉపాలయాలు తిరిగి అనుమతిస్తారని పేర్కొన్నారు.

సమైక్యతను చాటిచెప్పే పండుగ 'హోలీ': డేగల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హోలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రజలకు ముందస్తు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సహజ సిద్ధమైన రంగులతో..సాంప్రదాయ పద్ధతులతో రంగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అనుసరిస్తున్న ప్రజాపాలనలో అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ఫలాలు అందరి కుటుంబాల్లో సప్తవర్ణ రంగుల శోభను నింపుతాయన్నారు. అన్ని వర్గాల ప్రజల సమైక్యతను చాటిచెప్పే పండుగ హోలీ పండుగ అని అన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక కంకరగుంట గేటు సెంటర్‌లోని శ్రీ సీతారామ సాయి మందిరంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా జరిగాయి. బ్రహ్మశ్రీ కురంచేటి పిచ్చయ్య శాస్త్రి ఆధ్వర్యంలో 50 మందికి పైగా అర్చక బృందంతో అత్యం త నియమనిష్టలతో, హోమాధికా లతో జరిగిన సీతామాత రాములవారు, ఆంజనేయస్వామి విగ్రహాలతో పాటు సాయిబాబా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రాణ ప్రతిష్ఠకు ముందు వారంరోజుల పాటు విగ్రహాలకు గ్రామోత్సవం, విజ్ఞేశ్వర పూజా, ప్రోక్షసన, స్థూల మంత్ర హోమాలు, ధాన్యాధివాసంతో పాటుగా నిత్యపూజావిధి కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ కమిటీ తెలిపింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ దర్శకుడు జాగర్లమూడి క్రిష్ హాజరయ్యారు. ఆలయ అధ్యక్షుడు జాగర్లమూడి సాయిబాబు, కార్యదర్శి దాసరి శివకుమార్, కోశాధికారి చెవుల శ్రీనివాస్ నేతృత్వంలో, కార్యవర్గ సభ్యులు గోవిందరాజులు, సత్య సింగ్ యోగానంద్, శివరాం సింగ్, దాసరి కిశోర్, పాపారావు తదితరుల పర్యవేక్షణలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వర్తించామని ఆలయ కమిటీ పేర్కొంది.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS :: GUNTUR
Dispute No. 148 / 2024

Between:
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd. Arundelpet Branch, Guntur....Disputant
And
Mr.Meer Anwar Ali & Others
...Opponents

To,
Opp. No.5: Mr.Pasupuleti Raja, S/o. Srinivasa Rao, D.no.19-15-129.4th Line, IPD Colony, Sangadigunta, Guntur.
Opp. No.6: Mr.Shaik Kamal Sharieff, S/o.Sk.Saida Saheb, Flat No. 413, Rishivalley Homes Apartment, Opp.Tobacco Board, Srinivasarao Thota, Guntur.

Please take notice that the above Dispute is filed against Opponents for recovery of amount. The Opponent No's. 5&6 are not taking the Notices issued by Hon'ble Deputy Registrar of Chits, Guntur. Hence, the Suit is posted to Dt. **10-03-2026** for appearance of you before the Deputy Registrar of Chits, Guntur at **10.30 A.M.** by person or through an Advocate. If you are fail to attend so, the matter will be heard and decided exparte basis on the matter available.

(By order of the Hon'ble Deputy Registrar of Chits, Guntur)
Hearing Date: 10-03-2026.
Foreman/Sr.Branch Manager
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd, Arundelpeta Branch, Guntur.
9618771325, 9885181858.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS :: GUNTUR
Dispute No. 145 / 2024

Between:
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd. Arundelpet Branch, Guntur.
....Disputant
And
Mrs.Paturi Swetha & Others.
....Opponents

To,
Opp. No.2: Mr.Paturi Krishna, S/o. Chenchu Rama Rao, Flat No.102. Mayuri Mist Apartment, 6th Line, Gayathri Nagar, Inner Ring Road, Guntur.
Opp. No.3: Mr.Konikineni Ranganath, S/o.Purnachandra Rao, D.No.11-12-32, Near Old Post Office, Ramireddy Pet, Narasaraopet (Po&Md), Palnadu Dist.
Opp. No.4: Mr.Miriyala Srinivasa Rao, S/o.Malleswara Rao, D.No.11-12-6, Ramireddypet, Narasaraopet (Po & Md), Palnadu Dist.

Please take notice that the above Dispute is filed against Opponents for recovery of amount. The Opponent Nos.2, 3 & 4 are not taking the Notices issued by Hon'ble Deputy Registrar of Chits, Guntur. Hence, the Suit is posted to Dt.**10-03-2026** for appearance of you before the Deputy Registrar of Chits, Guntur at **10.30A.M.** by person or through an Advocate. If you are fail to attend so, the matter will be heard and decided exparte basis on the matter available.

(By order of the Hon'ble Deputy Registrar of Chits, Guntur)
Hearing Date: 10-03-2026.
Foreman/Sr.Branch Manager
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd, Arundelpeta Branch, Guntur.
9618771325, 9885181858.

నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి : మంత్రి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను పూర్తి స్థాయిలో కల్పించి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక ప్రకారం కృషి చేస్తున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, మేయర్ కోవెలమూడి రవీంద్ర, శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్, కమిషనర్ మయూర్ అశోక్ తో కలిసి నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల పురోగతి, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల నాణ్యత పర్యవేక్షణకు సిటిజన్ చార్టర్ ద్వారా ప్రజలను భాగస్వామ్యం చేసే విధానం అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ప్రధాన రహదారుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఇబ్బంది లేకుండా సత్వరమే పూర్తి చేయాలన్నారు. పనుల పురోగతిపై జరిగిన సమీక్షలో కేంద్రమంత్రి అధికారులకు సూచనలు ఇస్తూ శంకర్ విలాస్ ఆర్వోబి పనులు వేగవంతం చేయాలని, పెండింగ్ ల ఉన్న. భూసేకరణను పూర్తి చేయాలన్నారు. పీవీకే నాయుడు మార్కెట్, మానస సరోవరం, నల్లపాడు చెరువు పీపీపీ విధానంలో అభివృద్ధికి ఎపిటీఐసీఓ అధికారులు వెంటనే డిపిఆర్ అందించాలన్నారు. వీధి కుక్కలకు వాక్సినేషన్ తో పాటు, ఎబిసి ఆపరేషన్లు ప్రస్తుతం సిద్ధం చేస్తున్న సెంటరుతో పాటు, మరో రెండు సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, ఆర్డీవో శ్రీనివాసులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ మేయర్ షేక్ సజీల తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పీజీ ఆర్ఎస్ అర్జీలు సక్రమంగా పరిష్కారం లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ , జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు గంగరాజు, లక్ష్మీ కుమారి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల సమస్యలను సక్రమంగా పరిశీలించకుండా దీర్ఘకాలికంగా పరిష్కారానికి చర్యలు తీసుకొని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పీజీఆర్ఎస్ కు మొత్తం 350 అర్జీలు అందాయి. అందులో రెవెన్యూ శాఖ కు సంబంధించి 161 అర్జీలు, ఇతర శాఖల అర్జీలు 229 అందాయి.

శుభ్రతపై శాశ్వత అవగాహనే ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రజల్లో శుభ్రతపై శాశ్వత అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని ఎంటీఎంసీ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. సోమవారం తాడేపల్లి మహానాడు, మణిపాల్ సెంటర్‌లో స్వచ్ఛ మంగళగిరి 2.0 పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజల సహకారం ఉంటే మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ రాష్ట్రంలోనే అత్యంత పరిశుభ్ర పట్టణంగా నిలుస్తుందని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, జనసేన పార్టీ అంబటి తిరుపతిరావు టీడీపీ గుంటూరు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దొంతిరెడ్డి సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీస

నా క్లయింట్ శ్రీ సయ్యద్ ముజీబ్, తండ్రి పేరు సయ్యద్ షబ్బీర్, గుంటూరు పట్టణ నివాసి వారి సూచనలమేరకు, గుంటూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఉన్న క్రింది షెడ్యూల్ ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ దస్తావేజులు గుంటూరు నగరంలోని ఆర్.టీ.సీ కాలనీ ప్రాంతంలో ఫొటోస్టాట్ తీసుకునే సమయ